VISALAANDHRA Phone 5301 ఉదయం ★ ★ Regd No. H 201

విశాలాంధ్ర

"విశాలాంధ్రా"
చందా వివరాలు
దినపత్రిక 12 పేజీలు: ఆదివారం సంచిక 16 పేజీలు

	విజయవాడ ద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44 00	....	రు. 58 00
6 నెలలకు	రు. 22 00	....	రు. 29 00
3 నెలలకు	రు. 11 25	....	రు. 14 50
1 నెలకు	రు. 3-75	....	రు. 5-00

సంపుటి 18. సంచిక 161] విజయవాడ 9—9—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

ఒకే రోజున బీహార్‌లో మధ్యంతర ఎన్నికలు

పాట్నా, సెప్టెంబరు 8

బీహార్ రాష్ట్రంలో వచ్చే నెలలో జరగనున్న మధ్యంతర ఎన్నికలను ఒక్క రోజులోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఒక్క రోజులోనే ఎన్నికలు జరగాలన్న సూచనను ఎన్నికల సహాయాధికారి పరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దానిని ఆమోదించింది. ఎన్నికల తేదీని త్వరలోనే ఎన్నికల సహాయాధికారి ప్రకటించవచ్చును.

వార్సా మిత్ర సైన్యాలచే జెక్ పశ్చిమ సరిహద్దులరక్షణ

మాస్కో, ఒప్పందం ప్రకారం త్వరలో జెక్ నాయకులచే అధికార ప్రకటన

జెక్ కమ్యూనిస్టుపార్టీ జిల్లా శాఖలకు ఒప్పందం వివరాలపై నివేదిక

ప్రాగ్, సెప్టెంబరు 8

జెకోస్లోవేకియా పశ్చిమ సరిహద్దుల అరక్షితస్థితి దృష్ట్యా వార్సా మిత్రరాజ్యాల సైన్యాలు ఈ సరిహద్దు భద్రతకు బాధ్యత వహించనున్నాయి. మాస్కోలో ఆగస్టు 28 వ తేదీన జెక్ సోవియట్ ఒప్పందం ప్రకారం త్వరలో జెకోస్లోవేకియా ఇందుపై అధికారరీత్యా ప్రకటన చేయనున్నది.

జెకోస్లోవేకియా పశ్చిమ సరిహద్దులు సురక్షితంగా లేవన్నవిషయాన్ని జెక్ నాయకులు మాస్కో సంభాషణలలో అంగీకరించారు. ఈ సరిహద్దులను వార్సా మిత్రరాజ్యాలు సైన్యాలరక్షించాలని అంగీకరించారు.

మాస్కో ఒప్పందంలోని ఈ విషయాలను ఇప్పుడు జెక్‌స్లొవాకియాలో వివరించుతున్న దృష్ట్యా ఇంతవరకు ఈ ప్రకటనను అధికారరీత్యా వెల్లడించలేదు.

జెక్ నాయకులు మాస్కోలో సంభాషణలు జరుపుతుండగా వారు ప్రాగ్‌నగరంలో జరిగిన జెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టి 14 వ మహాసభ చెప్పినది ఇదివరకే ప్రకటించడం జరిగింది. సోవియట్ సైన్యాలు జెకోస్లొవేకియాలో ఉన్నప్పుడు తమ సైన్యాలతో సహకరించినవారిపై ఎటువంటి తీసుకోరాదనుకూడా జెక్ పార్టి ఏ యించింది

అమెరికా దురాక్రమణ విధానం నిక్సన్, హంఫ్రీలో తేడాలేదని 'టాస్'

మాస్కో, సెప్టెంబరు 7

వియత్నాం, వర్జీనియా ప్రాంతాలలో అమెరికా దురాక్రమణ విధానాలను అనుసరించడంలో అమెరికా అధ్యక్ష పదవికి డెమొక్రటిక్ పార్టి తరపున పోటీ చేస్తూ ఉన్న హంఫ్రీకి, రిపబ్లికన్ పార్టీతరపున పోటీ చేస్తున్న నిక్సన్‌కి మధ్య ఏమాత్రం తేడా లేదని నేడు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

ఇజ్రాయిల్‌కు మూడవ విమానం ఇతోధికంగా సరఫరా చేయాలని హంఫ్రీ తన పార్టీవేదికమీద చెబుతూవున్నారని అరబ్ దేశాలపై ఇజ్రాయిల్ ఆధిక్యతను కలిగించాలని నిక్సన్ చెబుతున్నారని టాస్ ప్రకటించింది

డ్యూబ్‌చెక్‌తో కుజ్నెట్సోవ్ సంభాషణలు

ప్రాగ్, సెప్టెంబరు 8

జెకోస్లొవేకియా కమ్యూనిస్టుపార్టి ప్రథమ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్, సోవియట్ యూనియన్ ప్రధాన రివ్యూటీ విదేశాంగ మంత్రి కుజ్నెట్సోవ్‌లు నిన్న ఇక్కడ నాలుగుగంటలపాటు సంభాషణలు జరిపారు.

ఉభయ దేశాల మధ్య కమ్యూనిస్టు పార్టీల మధ్య సంబంధాల గూర్చి వారు చర్చించి జరిపినట్లు అధికార ప్రకటన ఒకటి తెలిపింది.

కుజ్నెట్సోవ్ మాస్కోనుండి మొన్న ఇక్కడకు వచ్చారు. వచ్చిన వెంటనే ఆయన జెక్ అధ్యక్షుడు స్వోబోడాను కలుసుకున్నారు.

నిన్న డ్యూబ్‌చెక్‌తో సంభాషణల అనంతరం ఆయన జెక్ ప్రధాని సెర్నిక్‌ను కూడా కలుసుకున్నారు.

జెక్ నాయకులకు ప్రావ్దా హెచ్చరిక

విప్లవ ప్రతీఘాతకశక్తుల ప్రమాదం పట్ల

మాస్కో, సెప్టెంబరు 8

జెక్‌లో "సాధారణస్థితి" ఏర్పడేందుకు తొలిదశలో తీసుకున్న యింకా చేయవలసిన పని చాలావున్నదని నేడు ప్రావ్దా జెకోస్లోవేకియా నాయకులను హెచ్చరించింది.

"సాధారణస్థితి" అంటే విప్లవ ప్రతీఘాతక శక్తులను జయించగలగడం అని అర్థమని ఈ శక్తులు ఇంకా చురుకుగానే పనిచేస్తున్నాయని ప్రావ్దా పేర్కొంది.

జెకోస్లోవేకియా అంతర్జాతీయ వ్యవహారాలలో పాల్గొంటూ ప్రావ్దా జెకోస్లోవేకియా నాయకులను హెచ్చరించింది.

పెట్టుబడిదారీ దేశాలతో వాణిజ్యాన్ని పెంచుకుంటున్న చైనా: సోషలిస్టుదేశాల్తో తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

1967లో పెట్టుబడిదారీ దేశాలతో తన వాణిజ్యాన్ని చైనా పెంచుకుంటే, సోషలిస్టు దేశాలతో తగ్గించుకుంటే.

6 పెట్టుబడిదారీ దేశాలు - బ్రిటన్, ఆస్ట్రేలియా, సింగపూర్, మలేషియా మొదలైన తన వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుకుంటే. ఆస్ట్రేలియాతో వాణిజ్యం ఈ సంవత్సరంలో ఒక్కసారిగా 39 మిలియన్ పౌండ్లనుండి 82 మిలియన్ పౌండ్లకు పెరిగింది.

ఇందుకు విరుద్ధంగా సోవియట్ యూనియన్, పోలెండు లాంటి సోషలిస్టు దేశాలతోనూ, ఆసియా, ఆఫ్రికా దేశాలతోనూ తన వాణిజ్యాన్ని చైనా తగ్గించింది.

సోవియట్‌లో 1966 లో 113 మిలియన్ పౌండ్ల వాణిజ్యం జరగగా 1967 లో దాని 81 మిలియన్ పౌండ్లకు తగ్గించింది. పోలెండ్‌లో 1966 లో 18.6 మిలియన్ పౌండు వుండగా 1967 లో అది 16.8 మిలియన్ పౌండ్లకు తగ్గిపోయింది.

సింహళం, పశ్చిమ ఆఫ్రికా, జపాన్ లాంటి ఆసియా, ఆఫ్రికా దేశాలతో కూడా చైనా తన వాణిజ్యాన్ని గణనీయంగా తగ్గించుకుంటే.

నికొలాయ్ అకిమోవ్ మృతి

మాస్కో, సెప్టెంబర్ 7

లెనిన్ గోల్డ్ కామెడీ తీసుకున్న నికొలాయ్ పి అకిమోవ్ నిన్న పరలోకానికి సోవియట్ అధికార వార్తా సంస్థ తెలియచేసింది. ఆయన వయస్సు 63 సంవత్సరాలు.

వార్తాసంస్థ పైన్యాలు తోడ్పాటు చేసుకోవడం లేదు పూర్తి సాధారణస్థితి ఏర్పడగానే పైన్యాలు వెనుకకు తరలిస్తారని తెలియచేసింది.

నెల్లూరు సినిమా వర్కర్ల విజయం

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు సెప్టెంబరు 8

వేతనాలు సంబంధించిన ఒక వివాదం రాష్ట్ర ప్రభుత్వంపైన సినిమా రంగ యజమానులపైన గెలిచి నెల్లూరు సినిమా హాళ్ల వర్కర్లు విజయం సాధించారు.

కనీస వేతనాల చట్టం రంగ సహా, శేషమహల్ యజమానులు ముగ్గురు కార్మికులను తొలగించారు. ఈ వివాదం నెల్లూరు లేబర్ అధికారికి సినిమా వర్కర్ల యూనియన్ నివేదించింది.

అప్పుడు జరిగిన ఒప్పందం ప్రకారం ఈ వివాదం లేబర్ కోర్టులో విచారించబడి తీర్పు వెలువడే వరకు ఈ ముగ్గురికీ వేతనాలు ఇవ్వడానికి యజమానులు అంగీకరించారు. అయితే తరువాత కొందరు స్థానిక రాజకీయ వేత్తల జోక్యం వల్ల ప్రభుత్వం ఈ వివాదాన్ని లేబర్ కోర్టుకు నివేదించడం జరగలేదు.

పరిస్థితుల్ను సమీక్షిస్తూ యూనియన్ హైకోర్టులో రిట్ వేసింది. హైకోర్టు వివరణకు ప్రభుత్వ వర్గాలకు వ్యతిరేకంగా 10 రోజులక్రితం తీర్పు ఇచ్చింది.

ఈ తీర్పు ప్రకారం ఈ ముగ్గురు వర్కర్లకు యజమానులు గత 3 సంవత్సరాల జీతాలు, కార్మిక న్యాయస్థానం తీర్పు వెలువడేవరకు జీతాలు ఇవ్వవలసి వుంటుంది. వివాదం కార్మిక న్యాయస్థానానికి నివేదించబడుతుంది (వి. వి.)

చౌ ఎన్‌తో కొఛాట్కిన్ భేటీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

పత్రికా నివేదిక ప్రకారం సోవియట్ విదేశాంగ వ్యవహారాల మంత్రి ఆండ్రీ గ్రోమీకో, ఉపప్రధాని అలెక్సీ కొసిగిన్ కొఛాట్కిన్ బీజింగ్‌లో చైనా ప్రధాని చౌ ఎన్‌లైతో సమావేశమయ్యారు.

నేపాల్‌కు అరబ్ రాష్ట్రాల మద్దతు

కైరో, సెప్టెంబరు 8

భద్రతామండలిలో నేపాల్ సభ్యత్వాన్ని అన్ని అరబ్ రాష్ట్రాలు బలపరచేందుకు గత వారం అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో నిర్ణయం జరిగింది.

షిల్లాంగ్‌లో కొండ నాయకుల పోస్టర్లు

తక్షణమే కొండరాష్ట్రం ఏర్పాటు చేయాలని

షిల్లాంగ్, సెప్టెంబరు 8

అస్సాం ప్రభుత్వం కొండ ప్రాంతాల అంతమైంది నుండి తొలగిపోవాలనే నినాదాలతో గల పోస్టర్లు నగరం అంతటా నేడు వెలిశాయి.

గత డిసెంబరులో అస్సాం అటోనమస్ కొండ నాయకుల సమ్మేళనం సమావేశంలో తీసిన నిర్ణయాలు కలుపుకొని పోస్టర్లలో నినాదాలు రూపొందించబడ్డాయి.

కొండ రాష్ట్రం ఏర్పడేంత వరకూ ఎన్నికలుండేలేవు అని ఇంకా తదితర నినాదాలు ఆ పోస్టర్లలో వున్నాయి.

వరంగల్‌లో కుంభవృష్టి

వరంగల్ సెప్టెంబరు 8

గత 24 గంటలుగా వరంగల్‌లో కురుస్తున్న వర్షం నేటి ఉదయం 8 గంటలకు ఈ 24 గంటల కాలంలో 88.8 మిల్లీ మీటర్ల వర్షం పడ్డట్టు రికార్డు అయింది. ఈ వర్షాలు జిల్లా అంతటా పున్నాయని వార్తలు అందాయి.

గత మూడు మాసాలుగా తీవ్ర అనావృష్టికి గురైన ఈ ప్రాంతంలో అరకొర్దో విస్తీర్ణంలో వున్న పంటపైన అయినా పడిందంగలదని ఎదురు ఆశిస్తున్నారు.

రాష్ట్ర అనావృష్టి ప్రాంతాల్లో పర్యటనకు కేంద్ర బృందం

ఆంధ్ర ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 8

ప్లానింగ్ కమిషను సలహాదారైన శ్రీ డి. సాథే నాయకత్వాన ఒక పరిశీలక సంఘం ఆంధ్రదేశంలో అనావృష్టి పరిస్థితి ప్రత్యక్షంగా పరిశీలించింది. కేంద్రం చెప్పుదగు సహాయాన్ని నూనించేందుకు సెప్టెంబరు 16 వ తేదీనుండి 4 రోజులపాటు ఆంధ్రదేశంలో పర్యటించబోతోంది.

నిన్న ఇక్కడ జరిగిన అన్ని జిల్లాలకు చెందిన కాననవర్యులు, పార్లమెంటు సభ్యులు, ప్రముఖ రాష్ట్రీయ నాయకుల సమావేశంలో యీ సంగతి ప్రకటించబడింది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆహ్వాన విజ్ఞప్తి విషయంలో ఆదుర్దా ఎక్కువగా లేదని సభ్యులతో చెప్పారు. మొత్తం 10 వేల చొప్పున తెలంగాణ ప్రతిపాదిత జిల్లాలకు, ఆంధ్ర ప్రదేశ్‌కు తెలంగాణ జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో పనిచేయడానికి ముఖ్యమంత్రి చెప్పారు.

గత మూడు రోజులుగా చెప్పుకు వచ్చినట్టుగా రాష్ట్రంలో జరిగిన వర్షాల వలన పంటలు పరిస్థితి పెద్ద ప్రభావ ముద్ర పడలేదనీ, అయినా, యీ వర్షాలను అనుకూలం చేసుకుని స్వల్ప కాలిక పథకాలు, పథకాలను ఎంపిక చేసుకోవలసిందిగా ప్రభుత్వాలను ప్రజలు ఆదుకోవచ్చునని, అవసరమైతే విత్తనాలను వ్యవసాయ రుణాలు కైకెత్తు అందజేస్తారని అయన అన్నారు.

జిల్లాలలో అనావృష్టి నివారణ ఎత్తుగడలను ఆయా జిల్లాల జిల్లాపరిషత్తులు తయారు చేస్తాయి.

పారదర్శకత్వాల మంత్రి శ్రీ వి. వి. రాజు సమావేశంలో అన్నారు. కర్నూలు, అనంతపురం, నెల్లూరు, ఖమ్మం, విశాఖపట్నం జిల్లాలలో ఈ నెల 16,17,18 తేదీలలో ప్రాంతీయ సమావేశాలు కూడా జరుగుతాయని తెలియచేస్తూ,

అనంతపురంలో పర్యటన

ఈ బృందం అనంతపురం జిల్లాలో పర్యటించే నిమిత్తం జిల్లా కేంద్రానికి ఈ నెల 18 వ తేదీన వస్తుందని జిల్లా కలెక్టరు గత శుక్రవారం తెలిపారు.

గత కొద్దిరోజులుగా మంచివర్షం కురుస్తున్నదని వ్యవసాయ అవసరాలకు వర్షపోవడం అయిన అన్నారు. రాగి పిడికొరత ఆందోళనకరంగా వుందని లారీలతో కరిగి, హిందుపుర్ నుండి చేర్చుతున్నామని అయిన జిల్లావారితో సమావేశంలో అన్నారు.

తమిళనాడు నుండి తమిళనాడు మిగతా సమస్యలైనా ప్రజలందరి ఇబ్బందులు గల ప్రాంతాలనుండి ఈ జిల్లాకు వలసలు పేరకేసుకోవలసి ఎంతో అవసరమని అయిన అన్నారు.

ఇబ్రహీం పట్నం సమితిలో కరువుపనులు

హైదరాబాదు, సెప్టెంబరు 8

ఇబ్రహీం పట్నం నియోజకవర్గ సమితి కరువునివారణార్థం కార్యక్రమాలను చేపట్టాలని మంజూరు చేసింది.

చెరువుల మరమ్మత్తు, రోడ్ల నిర్మాణం ముమ్మరం చేసేందుకు నిధులు అందుబాటులో అనావృష్టి నివారణకు కృషి చేయవలసిందిగా అయిన సూచించింది.

అంతర్జాతీయ అక్షరాస్యతా దినం

భారత్‌లోనే ప్రపంచంలోని 50 శాతం నిరక్షరకుక్షులు

శ్రీ భగవత్ ఝా ప్రసంగ వాక్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

ప్రపంచంలోవున్న నిరక్షరాస్యుల్లో 50 శాతంవరకు భారత దేశం వున్నారని కేంద్ర విద్యాశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ నేడిక్కడి విజ్ఞాన భవన్‌లో ఏర్పాటు చేయబడిన రెండవ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ సందర్భంగా అన్నారు.

శ్రీ ఝా సభకు అధ్యక్షత వహించిన ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్ విద్యాశాఖ కార్యక్రమాన్ని నడిపారు.

గత మూడు దశాబ్దాలలో నిరక్షరాస్యత నిర్మూలనలో సరైన పురోగతి లేదనీ, నిరక్షరాస్యుల సంఖ్య పెరిగిందనీ ఆయన అన్నారు.

మొత్తం ప్రపంచంలో 3400 లక్షలమంది నిరక్షరాస్యులు వున్నారు. వీరిలో 45 సంవత్సరాలమధ్య వయస్కులవారు ఎక్కువమంది నిరక్షరాస్యతా నిర్మూలన కార్యక్రమం కాలేదని శ్రీ ఝా తన ప్రసంగంలో తెలిపారు. నల్గొండ మండల ప్రజాపరిషత్ పథకాలు విద్య, విద్యావిధానం యొక్క అంతర్గత భాగంగా పరిగణించాలని శ్రీ ఝా తెలిపారు.

పౌరమిక హక్కులంటే తెలియని 7000 లక్షల ప్రజలు

ప్రపంచంలో 7000 లక్షల మంది పౌరమిక హక్కులంటే ఏమిటో తెలియని ఐ. రా. న. సమితి డైరక్టరు డి. ఎస్ పెన్నర్ అన్నారు.

1960 - 1970 మధ్య నిరక్షరాస్యుల సంఖ్య 1100 లక్షలకు పెరిగిందనీ ఆసియాలో నేటికి ప్రపంచంలో నిరక్షరాస్యుల సంఖ్య దాదాపు 8100 లక్షలకు పెరిగిందని అయిన అన్నారు.

విద్యావ్యాప్తికి ఉపగ్రహం

యునెస్కో ఆధ్వర్యాన భారత్‌లో ఉన్న గ్రామాల్లో విద్యావ్యాప్తి పథకాన్ని అమలుజరిపే ప్రతిపాదన వున్నదని డాక్టర్ పెన్నర్ అన్నారు.

ఈ ఉపగ్రహాన్ని పెరిగిన ప్రసారాలను అభివృద్ధిపరచి జరిపి పెరుగుదల వలన అవుతాయి. ఆదికోత్పత్తి అవసరాలకు నిరక్షరాస్యతా నిర్మూలన వ్యతిరేకపోరాటం తదితర విషయాలు గాలించబడుతుంది.

విద్యాసంస్థల సిబ్బంది ప్రదర్శన

వచ్చే శుక్రవారం రాష్ట్ర సచివాలయం

హైదరాబాద్, సెప్టెంబరు 8

కరువుపనుల్ని వెంటనే చేపట్టిందాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులేకాక, ప్రైవేటులేకాక, పాఠశాలల ఉద్యోగులు వచ్చే శుక్రవారం ఇక్కడి సచివాలయంకు ఊరేగింపుగా వెళతారు.

ప్రభుత్వం అన్ని ప్రైవేటు విద్యాసంస్థలకు 1181 జనవరి నుండే కరువుభత్యాన్ని చెల్లించేలా ఆదేశించాలనీ, అలా చేయకపోతే ఆ సంస్థలూ హెచ్చింపు కరువుభత్యాన్ని ఉద్యోగులకు చెల్లించలేవని నేడు యిక్కడి ఉద్యోగుల యూనియన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

ఉద్యోగులు తమ ఓట్ల కోర్కెలను, తమకు కరువుభత్యం చెల్లించాలని బలమైన ప్రాతిపదికపై ప్రభుత్వం వంటిదు మినహా మరోమార్గం లేదని యూనియన్ ప్రకటించింది.

పత్రికా సిబ్బంది 7 వ రోజు నిరాహార దీక్ష

బొంబాయిలో

బొంబాయి, సెప్టెంబరు 8

బొంబాయిలో పత్రికా సిబ్బంది 7 వ దినం నేటి ఉదయం ఇక్కడ పీపుల్స్‌లో నిరాహార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఒప్పందాలను అమలుపరిచే వరకు దీక్షలు కొనసాగిస్తామని వారు తెలియచేశారు. విషయం పాత్రికేయులకు విడిచిపెట్టబడింది.

జనక్‌పూర్ వద్ద భూకంపం

కాఠ్మాండు, సెప్టెంబరు 8

భారత్, నేపాల్ సరిహద్దుల్లో పెద్ద పట్టణాల్లో ఒకటైన జనక్‌పూర్‌వద్ద గత రాత్రి భూకంపం సంభవించింది.

రిపబ్లిక్ పోస్టు సభ్యుల పర్యటన

రాష్ట్రంలోని ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి వారంలో రెపబ్లిక్ పోస్టు సభ్యులు పర్యటిస్తారని, పరిపాలన పనితీరు మరియు ప్రజల సమస్యలు పరిష్కారం జరుగుతుందని ఏ. టి. ఐ వార్తాసంస్థ తెలియచేస్తున్నది.

నెల్లూరు జిల్లాలో కరువు పనులు

నెల్లూరు సెప్టెంబరు 8

కరువు నివారణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లాలో 33 వేల మంది వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించడమైనదని ఏ. టి. ఐ వార్తాసంస్థ తెలియచేస్తున్నది.

పెట్టుబడిదారీ దేశాలతో వాణిజ్యాన్ని పెంచుకుంటున్న చైనా: సోషలిస్టుదేశాల్తో తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

1967లో పెట్టుబడిదారీ దేశాలతో తన వాణిజ్యాన్ని చైనా పెంచుకుంటే, సోషలిస్టు దేశాలతో తగ్గించుకుంటే.

6 పెట్టుబడిదారీ దేశాలు - బ్రిటన్, ఆస్ట్రేలియా, సింగపూర్, మలేషియా మొదలైన తన వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుకుంటే. ఆస్ట్రేలియాతో వాణిజ్యం ఈ సంవత్సరంలో ఒక్కసారిగా 39 మిలియన్ పౌండ్లనుండి 82 మిలియన్ పౌండ్లకు పెరిగింది.

ఇందుకు విరుద్ధంగా సోవియట్ యూనియన్, పోలెండు లాంటి సోషలిస్టు దేశాలతోనూ, ఆసియా, ఆఫ్రికా రాష్ట్రాలతోనూ తన వాణిజ్యాన్ని చైనా తగ్గించింది.

సోవియట్‌లో 1966 లో 113 మిలియన్ పౌండ్ల వాణిజ్యం జరగగా 1967 లో దాని 81 మిలియన్ పౌండ్లకు తగ్గించింది. పోలెండ్‌లో 1966 లో 18.6 మిలియన్ పౌండు వుండగా 1967 లో అది 16.8 మిలియన్ పౌండ్లకు తగ్గిపోయింది.

మార్క్సిస్టు పార్టీ విమర్శ

కలకత్తా సెప్టెంబరు 8

జెకోస్లోవేకియాలో సోవియట్ జోక్యాన్ని ఖండించి చైనా సైద్ధాంతిక మార్క్సిస్టుపార్టీ పోలిట్‌బ్యూరో ఆశ్చర్యం వెలిబుచ్చింది

జెకోస్లోవేకియా లో అమెరికా సామ్రాజ్యవాదుల, విప్లవ ప్రతీఘాతకుల దుష్ప్రయత్నాలను చైనా గుర్తించ లేకపోయిందని విమర్శించింది.

చైనా అంతటా ఏప్లవ కమిటీలు

ఏర్పడినట్లు పెకింగ్ ప్రకటన

పెకింగ్, సెప్టెంబరు 7

చైనా దేశ మంతటా విప్లవ కమిటీల నిర్మాణం పూర్తి అయిన సందర్భంలో నేడు దేశ వ్యాపకంగా బ్రహ్మాండమైన వేడుకలు జరపబడుతూ వున్నాయని పెకింగ్ రేడియో ప్రకటించింది.

విప్లవ కమిటీల నిర్మాణం పూర్తి చేయడం వల్ల దేశంలో రాజకీయ విప్లవానికి సంపూర్ణ విజయం సిద్ధించిందని. నేడు యావత్ చైనా అనుబంధవేడుకలు పూర్తి దాటిందని పీపుల్స్ డైలీ ప్రకటించింది.

40 వేల సిమెంటు పర్మిట్ల నిరసన సమ్మె

ఈ నెల 20 వ తేదీన

హైదరాబాదు, సెప్టెంబరు 8

దేశంలోని దాదాపు 40 వేల మంది సిమెంటు కార్మికులు ఈ నెల 20 వ తేదీన నిరసనసమ్మె చేయబోతున్నారు.

యజమానులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక ధోరణికి అంతు పట్టకపోవడం ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా వున్నందుకు నిరసనగా ఈ సమ్మె జరుగుతుందని భారత్ కామన్ సిమెంట్ వర్కర్ల అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. త్రివేది అన్నారు.

సమ్మెరోజు ప్రదర్శనలు జరిపి బహిరంగ సభలు ఏర్పాటు చేయవలసిందిగా అయిన సిమెంటు వర్కర్లను కోరారు.

ముంచర్యాల సిమెంటు

కార్మిక నాయకుని ప్రకటన

సిమెంటు వేతనసంబంధ సిఫారసులను మెరుగుపరచవలసిందిగా ప్రభుత్వాన్ని కార్మికులు కోరిన క్రమంలో వృద్ధాయింది.

అంతేకాకుండా మేనేజ్‌మెంటులు అనుసరించిన సిఫారసులను అమలుపరిచి వున్న సిఫారసులను అమలుపరిచిందని ముంచర్యాల సిమెంటు వర్కర్ల యూనియన్ కార్యదర్శి శ్రీ రామ ప్రకటనలో తెలిపారు.

అందువల్ల గత్యంతరం లేక దేశంలోని మొత్తం 33 సిమెంటు ఫ్యాక్టరీలలో పని చేస్తున్న కార్మికులు సమ్మె చేయవలసి వచ్చిందని అయిన అన్నారు.

రేడియో లైసెన్సుల పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

దేశంలో గత సంవత్సరం దాదాపు 11 లక్షలు పెరిగిన రేడియో లైసెన్సుల సంఖ్య 1967 డిసెంబరు నెలాఖరుకు 75 లక్షలకు పెరిగింది.

వీటిలో 11.3 లక్షలు పైగా విస్తరణ లైసెన్సులు. మిగిలినవి తక్కువ ఖరీదు రేడియోలు పట్టి వాటి సంఖ్య 375 దాటుతుంది.

రాష్ట్రాల్లో అత్యధిక సంఖ్యలో 39 వేల లైసెన్సులు మహారాష్ట్రలో వున్నాయి. తరువాత పశ్చిమబంగాల్లో 600 వేలమంది లైసెన్సులు వున్నాయి.

1968 వ సంవత్సరం రేడియో లైసెన్సుల ఫీజు క్రింద 8.85 కోటి రూపాయలు వసూలయ్యాయి.

5 లక్షల తంతి, తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

'సెప్టెంబర్ 19' సమ్మె ప్రాతిపదిక మాత్రమే

అని ప్రభుత్వానికి శ్రీ జ్ఞానయ్య హెచ్చరిక

అహ్మదాబాద్, సెప్టెంబరు 7

5 లక్షలమంది తంతి- తపాలా ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం ఆమోదించక పోయినట్లయితే, నిరవధిక సమ్మె ప్రారంభం కాగలదని పి. అండ్. టి. ఉద్యోగుల జాతీయ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శి శ్రీ డి జ్ఞానయ్య హెచ్చరించారు.

నిన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఆయన 'సెప్టెంబరు 19' ఒక రోజు సమ్మె కాదనీ, సమ్మెకు ప్రాతిపదిక మాత్రమేనని హెచ్చరించారు.

'సమస్య పరిష్కారానికి ఇప్పటికీ సుముఖత చెప్పకపోతే ఇప్పుడు సమ్మెకు దిగుతాం' అని కేంద్రహోం మంత్రి చవాన్ ఎత్తిచూపారు అని ఆయన అన్నారు.

కనీస వేతనాలు పెంచడానికి ప్రభుత్వం ఒప్పుకోకపోయినట్లయితే 'సెప్టెంబరు 19' సమ్మె విరమించుకోవడమంటే ఆయన హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కార్మికుల కేంద్ర సమన్వయ కార్యాచరణ సమితిలో శ్రీ జ్ఞానయ్య సభ్యుడు.

'సెప్టెంబరు 19' సమ్మెకు గుంతకల్లులో సన్నాహాలు

గుంతకల్, సెప్టెంబరు 8

'సెప్టెంబరు 19' సమ్మె సన్నాహాల కోసం నేడిక్కడ సమావేశమైన దక్షిణ రైల్వేమజ్దూర్ యూనియన్, దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, దక్షిణ రైల్వే కార్మిక సంఘం, తంతి, తపాలా ఉద్యోగుల సంఘాలు, కేంద్ర ప్రభుత్వ ఆఫీస్ సంస్థ ఎంప్లాయీస్ అసోసియేషన్ రైల్వే లైన్స్ పోర్టర్స్ యూనియన్, ప్రతి యూనియన్ ఒక సంయుక్త కార్యాచరణ సంఘాన్ని ఎన్నుకున్నాయి.

కార్యాచరణ సంఘ కార్యదర్శులుగా శ్రీ నారాయణ, సహాయ కార్యదర్శులుగా శ్రీ కె. ఎస్. ఎం. ఎస్. కార్యదర్శిగా శ్రీ డి. గోపాలన్‌ను ఎన్నుకున్నారు.

విశాలాంధ్ర

1968, సెప్టెంబరు 9 సోమవారం

పై పై చికిత్సల ప్రయోజనం ఏమిటి?

వ్యాధి ఒకటైతే మందు ఒకటి వేయడంవల్ల ప్రయోజనం లేదు సరికదా ఇందువల్ల ఇంకా అనేక దుర్లక్షణాలకు ప్రమాదాలకు కూడా దారి తీయవచ్చు. అంతేకాదు. అసలు రుగ్మతను వదలి చేసే పై పై చికిత్సలవల్ల కూడా ఫలితం ఏమీ ఉండదు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో "ఆందోళనకరమైన"విధంగా తక్కువ శాతం ఓట్లు పోలవుతున్నాయనీ అందువే పటుంద్వారా ఓటింగును నిర్బంధం చేయాలనీ ఉదక మండలంలో జరిగిన ఎన్నికల ప్రధానాధికారులు సమావేశంలో ఎన్నికల చీఫ్ కమిషనర్ శ్రీ సేన్ వర్మ చేసిన సూచన అటువంటిదే.

శ్రీ వర్మ చెప్పినట్లు "ఆందోళనకరంగా" తక్కువ శాతం ఓట్లు పోలుకావడానికి కారణాలు ఏమిటి? పోటీచేసిన అభ్యర్థులెవరూ తమకు యిష్టంగాక తమ ఓటు వినియోగించరాదనే విముఖతవల్ల కావచ్చు. ఇది రాజకీయంగా చైతన్యంపొందిన రాజకీయ వివక్షణను ప్రయోగించదగిన వర్గాల సంగతి.

కాని ఆందోళన పడవలసినంత శాతంఓట్లు పోలు కాకపోవడానికి ప్రధానకారణం నేటిఎన్నికలు ప్రజాస్వామ్య విరుద్ధపోకడలతో ఒకపెద్ద తతంగంగా, వ్యాపారంగా తయారైపోవడమే: సమాజంలోని ధనాఢ్యవర్గాలు తమఆర్థిక ప్రాబల్యాన్ని ఉపయోగించుకొని తమ్మపత్యర్థులు గెల్వొందకుండా చేయడానికి అశేషసంఖ్యలో ఓటర్లను నిర్బంధించివారినిఓటుచేయకుండా చెయడమేగాక సవద్దగలధనవంతులు వెదజల్లి వారిని మధ్యపరదడమే: ఒక్కమాటలో నేటిసమాజంలోని ఆర్థిక అసమానతలే ఎన్నికలు ఒక ప్రహసనంగా తయారుకావడానికి, స్వేచ్ఛగా ఓటింగులో పాల్గొనకుండా రకరకాల నిర్బంధాలను అమలుజరపడానికి కారణమవు తున్నాయి.

అందుచే మున్ముందు చేయవలసినదని సమాజంలోని ధనాఢ్య వర్గాలు పేదలైన ఓటర్లను నిర్బంధించి వారు తమ ఓటు హక్కు వినియోగించకుండా చేస్తున్న సందర్భాల్లో వారిని కఠినంగా శిక్షించడానికి అనువుగా ఎన్నికల చట్టంలో నిబంధనలను రూపొందించాలి. అంతేకాని పోలింగ్ ద్వారా ఈ లక్ష్యం నెరవేరదు

పోలింగ్ బూత్‌లకు ఓటర్లను చేరవేయడానికి వాహనాల వినియోగం కూడా నేడు ఎన్నికలలో పెద్ద యెత్తున జరుగుతున్న అక్రమ పద్ధతులలో ఒకటి. ధనాన్ని ఉపయోగించి వందల కొంది వాహనాలను కిరాయికి తీసుకొని తమ ప్రత్యర్థులపై ఆధిక్యతను పొందుతున్నాయి.

కాని ఈ అన్నిటిని మించినదీ, నేడు ఎన్నికలను ఒక పెద్ద వ్యాపార సాధనంగా చేస్తున్నది అభ్యర్థులు ఖర్చు పెడుతున్నడబ్బు. ఇటీవల ఆంధ్ర దేశంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సైతం ఒక్కొక్క నియోజకవర్గానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చుపెట్టిన ఉదంతాలున్నాయి. కడకు పంచాయతీ ఎన్నికలకు కూడా వార్డుకు పది, ఇరవై వేలు ఖర్చుపెడుతున్నారు ఇక జనరల్ ఎన్నికలలో ఒకొక్క చోట రు. 20 లక్షలకు పైగా ఖర్చుపెడుతున్న ఉదాహరణ లున్నాయి. ఈ విధంగా డబ్బు వెదజల్లి ఎన్నికలలో గెల్వొందుతున్నపుడు ఇవి ఎన్నికలని అనడంకంటే లాభపాటి వ్యాపారం అనడమే సముచితం కాగలదు. అందుచే ఎన్నికల ఖర్చులు తక్కువ చూపి లక్షలు ఖర్చుచేసి ఎన్నిక కావడాన్ని నిరోధించనంత వరకు నేటి ఎన్నికలను ధనాఢ్యవర్గాలు ఒక పెద్ద బూటకంగా తయారుచేసే అవకాశం ఉండనే ఉన్నది

దొంగవోటర్ల బెడదకూడా నేటి ఎన్నికలలో ఒక ప్రధాన రుగ్మతగా ఉంది. జాబితాలో దొంగ వోటర్లు, పోలింగ్ సమయంలో ఒకరి ఓటును మరొక వ్యక్తిచే వేయించడం మున్నగునవి చెలామణి అవుతున్నాయి.

ఎన్నికైన అభ్యర్థులను ధనాధిక్యతతో కొనివేయడం నాల్గవ జనరల్ ఎన్నికల అనంతరం పొడసూపిన పెద్ద రుగ్మత. దీనిని అరికట్టాలంటే నియోజకవర్గ వోటర్లకు తమ అభ్యర్థిని వెనక్కు పిలిచే అధికారం ఉండాలి. కంపెనీల విరాళాల ద్వారా రాజకీయ రంగాన్ని కలుషితం చేస్తున్న దుష్ట పద్ధతినికూడా అరికట్టాలి

పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అడుగునుంచి దొలిచివేస్తున్న ఆర్థిక అసమానత్వాన్ని, దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరించబడుతున్న ఆర్థిక విధానాన్ని రద్దుచేయకుండా ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయనుకోవడం కల్ల. నేడు పెచ్చుపెరిగిపోయిన రకరకాల అవినీతికర పద్ధతులు సమసిపోతాయని అనుకోవడం భ్రమ అసలు రుగ్మతలను నిర్మూలించకుండా పై పై చికిత్సలవల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సుస్థిరం కాజాలదు.

తిరుపతి పనులకై రు. 50 వేల కేటాయింపు

బద్వేలు తాలూకాకు

బద్వేలు, సెప్టెంబరు 8

కడపజిల్లా బద్వేలు తాలూకాలో కడపు పనులకు రు. 50 000 కేటాయించినట్లు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శికి జిల్లా కలెక్టరు తెలియజేశారు.

సెప్టెంబరు 4న తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి కలెక్టరు వద్దకువెళ్లి పరిస్థితులను వివరించగా యీ క్రింది సమాచారం తెలిపారు:

కలెక్టరు సమాధానం యిస్తూ యిప్పటికే తాలూకాలోని కొన్ని గ్రామాలకు నిత్యాం వర్షాలు చేసినామనియూ, మిగిలిన గ్రామాలకు త్వరలో అందజేస్తామనియూ, కడపు పనులకు రు. 60,000 కైకం మంజూరు చేసినామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని, నిన్న నీటి సాదుపు సలహా సంఘాలకు ప్రాధాన్యత యిస్తామన్నారు. పరిస్థితి యిలాగే కొనసాగితే సమీపంలో కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతం నుండి ఎన్నిగానం తెప్పించి నష్టము చేస్తామని అన్నారు. తాగేనీటి కడపు గురించి తాను చేయగలిగినదంతా చేస్తానన్నారు.

వడమాను, తుమ్మడుపాలెం, తువ్వపల్లి వుర్లినీరు గ్రామాల ప్రజలు మాకు కడపు ఎముకు. పాడిపోరు కొరకు కలెక్టరుకు అర్జీలు సమర్పించారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణ

సెప్టెంబరు 12 న కేంద్ర నిర్ణయం

షిల్లాంగ్, సెప్టెంబరు 7

అస్సాం పునర్వ్యవస్థీకరణ విషయమై కేంద్ర ప్రభుత్వ ప్రకటనకోసం అస్సాం మైదాన కొండ ప్రాంతాలవారు, అస్సాం ప్రజలు, ప్రభుత్వమూ అంతా ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సెప్టెంబరు 12 నాటికి వెలువడ వలసివుంది.

అస్సాంలోని కొండజిల్లాలను కలిపి వాటిని స్వయంపాలిత అంతరాష్ట్రంగా చెయ్యాలి, లేక కేంద్రపాలిత ప్రాంతంగా చెయ్యాలన్న కేంద్రప్రభుత్వపు యితీపరి ప్రకటనకు అతీతమక కొండజాతుల మహానాయకుడు మినహా మిగతావారు అస్సాంరాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ తమ ప్రాతిపాదికాన్ని తెలిపాయి. అతీతమక కొండజాతుల మహానాయకుడు మాత్రం యింతవరకు యీ విషయమై తమ అభిప్రాయాన్ని తెలియ చేయలేదని తెలుస్తోంది.

అస్సాంలోని కొండ ప్రాంతాలన్నింటిని కలిపి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్నది మహానాయకుని డిమాండ్, కేంద్ర ప్రభుత్వం ప్రకటన అలాగుండా, మహానాయకుడు కోరుతున్నట్లు రెండుజిల్లాలనుముందుగా రాష్ట్రంగా ఏర్పాటుచేయాలని, మిగతాకొండ ప్రాంతాలన్నీ మిగిలిన కొండప్రాంతాలన్నీ మైదాన ప్రాంత రాష్ట్రంలో చేరాలా, కొండ ప్రాంత రాష్ట్రంలో చేరాలా అనేది తర్వాత తేల్చుకోవచ్చునని చెప్తోంది.

అస్సాం రాష్ట్ర కాపనగత ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఇవ్వవలసి వస్తే అస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైకి దొంగవలసి వుంటుందని ప్రధాన మంత్రికి అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ నూతన ప్రతిపాదనలు తమను తగిలితే అస్సాం రాష్ట్రం నిప్పుతో పోతుందని, ఈ విషయ సమాచారాన్ని ప్రధాన మంత్రికి అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా తెలియజేశారు.

అగస్టు 28 న జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం కేంద్ర నూతనలను ఏకగ్రీవంగా తిరస్కరిస్తూ, ఆరోపణ మహానాయకుడు ప్రకటనపై పట్టు తప్పకుండా మూర్ఖతను పూనుకున్నారని, అతనికాదాయం, కేంద్రం తమ వ్యతిరేకతను గౌరవించి చర్యకు పూనుకోవాలని అస్సాం కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదనను పూనుకుంటుందని హెచ్చరించారు.

అస్సాం కొనసాగిన సమావేశం కేంద్ర నిర్ణయాన్ని ఏకగ్రీవంగా త్రోసివేసింది. ప్రతిపక్ష పార్టీలకూడా కాంగ్రెస్‌కో కలసి ఒకటి చేశాయి.

అతీతమక కొండ నాయకుడు మహానాయకుడు తన వాదాన్ని కొట్టివేసిన కారణ సమ్మతిచేత మీరు మాకాంక్షనెరవేర్చినారు చేయండి. అస్సాం ప్రభుత్వంతో తనిఖీకు సంబంధాలను త్రెంచేసుకుంటు.

1967 జనవరి 18 న తరగతి ప్రభుత్వం ఏర్పడక, రాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధులతో సుదీర్ఘ చర్చ జరిపిన పిమ్మట అస్సాం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణకు అంగీకరిస్తూ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం తమ పాత ప్రకటన నిస్సుకు అంగీకరించని మహానాయకుడు ఆలోచించాలి.

కొండ ప్రాంతాలనుండి అస్సాం ప్రభుత్వాన్ని కొనసాగించు అసంతృప్తి పెరుగుతుంది ఎన్నికలు ఎదుర్కొనవలసి వస్తే

మాస్కో ఒప్పందంపై ద్విపక్ష చర్చలు

జెక్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షవర్గ నిర్ణయం

ప్రాగ్, సెప్టెంబరు 7

జెకోస్లోవేకియాలో వార్సా సేనల ప్రవేశం తరువాత కుదిరిన మాస్కో ఒప్పందాన్ని నెరవేర్చేందుకు ప్రత్యక్ష సంప్రదింపులు జరపడం అవసరమని జెకోస్లోవేకియా అధ్యక్షవర్గం ప్రకటించింది.

పార్టీ నాయకుడు అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్ అధ్యక్షతన గతరాత్రి పార్టీ అధ్యక్షవర్గ సమావేశం జరిగింది.

"మాస్కో ఒప్పందానికి సంబంధించిన ఉభయపక్షాల ప్రతినిధులు నిర్దిష్టమైన బాధ్యతాయుతమైన సంప్రదింపులు జరపడం అవసరమని జెకోస్లోవేకియా పరిస్థితులు కల్పించబడినవి" అని ఆ సమావేశానంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలిపాడు.

"మన కార్యాచరణ కార్యక్రమం అభివృద్ధికి, పోషణకు నిర్మాణం కొనసాగించుకు అత్యంత అనుకూలమైన పరిస్థితులు కల్పించబడతాయి" అని డ్యూబ్‌చెక్ దిన్న జాతీయ సంఘటన సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పాడు.

పార్లమెంటులో ఒకే పక్షంగా వ్యవహరిస్తున్న పార్టీలలో కూడిన జాతీయ సంఘటన ఇతర పార్టీల అభిప్రాయాన్ని అనుసరించిందనీ అయిన పునరుద్ఘాటించాడు.

జెక్‌లో వార్సారాజ్యాల సేనల ప్రవేశం నాటినుండి దేశముకోలేని జెక్ విదేశాంగ మంత్రి జరీమాజెక్ నేటికరణం తిరిగి విదేశాంగమంత్రిత్వశాఖ కార్యాలయంలోని తన క్వార్టర్లకు చేరుకున్నాడు.

జెక్‌లో సోవియట్ చర్యలకు మార్క్సిస్టు పార్టీ సమర్థన

పొలిట్‌బ్యూరో తీర్మానం

కలకత్తా, సెప్టెంబరు 7

సోవియట్ యూనియన్ జెకోస్లోవేకియా నాయకులు అనుసరించిన 'రివిజనిస్టు' విధానమే సామ్రాజ్యవాదులు జెకోస్లోవేకియాలోని వారిపెంబడ్లు, అక్కడి వ్యవస్థను కూల్చివేసేందుకు అవకాశం కల్పించిందని మార్క్సిస్టుల మ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో పునరుద్ఘాటించింది. విప్లవ ప్రతిఘాత శక్తులను అణచివేసేందుకు సోవియట్ యూనియన్ సైనిక జోక్యం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో పేర్కొన్నది.

జెకోస్లోవేకియా సోషలిస్టు వ్యవస్థను కాపాడేందుకు సోవియట్ యూనియన్ ఈ అసాధారణ చర్య తీసుకోవలసి వచ్చిందని. తూర్పు యూరప్ పరిస్థితులపై రెండు రోజులపాటు చర్చించిన మార్క్సిస్టు పొలిట్‌బ్యూరో పేర్కొన్నది. అయితే సోవియట్ యూనియన్ తీసుకున్న ఈ చర్యలను ప్రజాస్వామ్య శక్తులలో కలిగిన తప్పుపాటు, సోషలిస్టు వ్యతిరేక శక్తులకు అవకాశం కల్పించింది.

దాదాపు అంతటి, మార్క్సిస్టులెనినిజాలను తిరోగామిదృష్టి, గ్రహణశక్తి సోవియట్ యూనియన్ తిరిగిపెట్టి విధానాలను అనుసరిస్తున్న కొన్ని దేశాల కమ్యూనిస్టు పార్టీలు జెకోస్లోవేకియా సోషలిస్టు వ్యవస్థను పరిరక్షించి పునర్నిర్మాణానికి తోడ్పడలేక సోవియట్ చర్యను వ్యతిరేకించడం ఎంతో ఆశ్చర్యకరమైన విషయం కాదని, మార్క్సిస్టు వాస్తవికతావాదంలో పేర్కొన్నది. విప్లవ ప్రతిఘాత దర్శనం అవకాశాలు ఇచ్చి "జెకోస్లోవేకియా సంస్కరణలను" వారు బలపరుచడం అత్యంత విచారకరమైన విషయమని పొలిట్‌బ్యూరో పేర్కొన్నది.

గుంటూరులో 4 దుక్కుల వర్షం

గుంటూరు, సెప్టెంబరు 7

గుంటూరు పట్టణంలో గత సాయంత్రం నుండి నేటి ఉదయం 8 గంటలలోపు 4 దుక్కులవర్షం కురిసింది. ఇది పెనుగంటి వాడు వరకు వున్నట్లు తెలియవచ్చింది.

ధాన్యం నిలవలకు నూతన పద్ధతులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వర్తకులు ఆహార ధాన్యాలను నిలవచేయడానికి లోపభూయిష్ఠమైన పరికరాలను ఉపయోగించటమ్లు కేంద్ర పభుత్వ ఆహార శాఖ ఒక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది.

భారతదేశంలో ధాన్యంనిలవచేయడంలో లోపాలు వుండటవల్ల సుమారు 10 నుండి 15 శాతం నాశనమయిపోతూవుంటుంది. ధాన్యం నిలవలో నూతన పద్ధతులు అవలంబించడంవల్ల ఈ నష్టాన్ని చాలా వరకు తగ్గించవచ్చునని ఆహారశాఖ ప్రకటించింది.

ఆహారశాఖ ఇంకా కల్పించిన విషయాలను తెలియపర్చింది.

ధాన్యంలో 70 శాతం రైతులు 30 శాతం వ్యాపారస్తులు నిల్వచేస్తూ వున్నారు.

ఈ సంవత్సరం పంజాబ్, హరియానా, పశ్చిమ యు.పి. రాష్ట్రాల్లో గోధుమ విపరీతంగా పండింది. కాని రైతాంగం గోధుమను నిల్వ చేసుకోవడానికి తగినంత వసతులేక వ్యాపారస్తులకు విక్రయించుకోవలసి వచ్చింది.

కేంద్ర ప్రభుత్వ ఆహార శాఖ డైరెక్టరేట్ వాళ్లు నిలవ చేయడానికి లోహంతో "బిన్స్" తయారు చేసింది. ప్రచారమిత్తం 21 బిన్సు పశ్చిమ యు. పి. రైతాంగానికి సప్లయి చేయబడ్డాయి.

రెండు టన్నుల ధాన్యం నిల్వచేయడానికి వీలైన లోహపెట్టె. ఒకటన్నర ధాన్యం నిలవచేయడానికి వీలైన ఎస్టాన్డర్డ్ బిన్ వాతావరణం ప్రయోగం గుంటూరుజిల్లా రాజధాని జరుగుతూంది.

భారత్ ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

భారతదేశం జూలై మాసంలో మొత్తం రు. 113.17 కోట్ల విలువగల వస్తువులను ఎగుమతి చేసింది. ఇంత పెద్దమొత్తంలో ఇంతవరకు ఎన్నడు భారతదేశం ఎగుమతి చేయలేదు. ఇదేకాలంలో మొత్తంగా 103.84 కోట్ల రూపాయల విలువగల వస్తువులను భారతదేశం దిగుమతి చేసుకుంది.

1967 జూలై మాసంలో భారతదేశం రు. 102.06 కోట్ల విలువ గల వస్తువులను ఎగుమతి చేసింది, అదే కాలంలో రు 101.20 కోట్ల విలువగల వస్తువులను దిగుమతిచేసుకోవటం జరిగింది.

ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి జూలై మాసం వరకు భారత దేశం మొత్తం రు. 421.1 కోట్ల విలువగల వస్తువులను ఎగుమతి చేసింది. ఇదే కాలంలో గత సంవత్సరం మొత్తం రు. 371.86 కోట్ల విలువగలవస్తువులను ఎగుమతి చేసింది. ఈసంవత్సరంలో దిగుమతులు రు. 834.27 కోట్లు అయితే గతసంవత్సరం ఇదేకాలంలో రు. 695.91 కోటు వుంది.

భీమవరంలో ఇరువురు స్వర్ణకారుల ఆత్మాహుతి

భీమవరం, సెప్టెంబరు 7

ప్రేయసుల లోకాలు ఆత్మాహుతి, అనుకోని అప్పులాధిక్యం అను ఇరువురు స్వర్ణకారులు అప్పుడ దారుణం జరిగి శవమై నిన్నటిరోజున సాయంత్రం ఏకోదరులుగా క్రాగి కళ్యాణం ప్రక్కనే తనిపోయి పడి వున్నారు.

అనినాయుడు వయస్సు 30 సంవత్సరాలు. అప్పలదాయుడు వయస్సు 55 సంవత్సరాలు.

విజయవాడలో నిరాహారదీక్ష సాగిస్తున్న ఆర్. టి. సి. కార్మికులు

మూడవరోజు ఆర్. టి. సి. సిబ్బంది నిరసన

విజయవాడలో

విజయవాడ, సెప్టెంబరు 7

ఆర్. టి. సి. సబ్‌స్టార్స్ సిబ్బంది తమ కోర్కెల సాధనకై నిరసనదీక్ష ప్రారంభించి నేటికి మూడు రోజులు దాటినవి. నేడు నిరసనదీక్షలో ప్రైవేటీకరణ పోకడ కమ్యూనిస్టు పి. సి. హెచ్. సోషలిస్టు కమిటీ మెంబరు శ్రీ సి. హెచ్. సత్యనారాయణ, స్టోర్స్ సంఘ ప్రధాన కార్యదర్శి వేదాంతం, వీరుకూడా 9వ రోజు సాయంత్రం వరకు నిరసనదీక్షలో కొనసాగిస్తారు.

నేడు నిరసనదీక్షను పరామర్శించిన వారిలో సోషలిస్టు పార్టీ రిజిస్టర్డ్ యూనియన్ నాయకులు శ్రీయుతులు బెల్లపు శ్రీనివాసు, పి. ఆంజనేయులు, ఎ. ఎస్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ తోళ్ళపల్లి సత్యనారాయణ, గుంటూరు జిల్లా యూనియన్ అగ్రనైతికుడు కొమ్మనూరి శ్రీ చెన్నకేశవరావు, వెంకటేశ్వరరావు ప్రభృతులు వున్నారు.

నిరసనదీక్షను ఇంతవరకు స్టోర్స్ సిబ్బంది కోర్కెలను వెంటనే ఆమోదించాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ రోడ్ మోటారు, కండక్టర్స్ అండ్ స్టోర్స్‌లను కోరుతూ ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ తోళ్ళపల్లి సత్యనారాయణ ప్రసంగించారు.

మిజో జాతీయ సంఘటన నాయకుల లొంగుబాటు

షిల్లాంగ్, సెప్టెంబరు 7

నిషేధింపబడిన మిజో జాతీయ సంఘటన, నాయకులు లొంగుబాటు ప్రభుత్వానికి లొంగిపోయినట్లుగా నేడిక్కడకు అందిన అధికార వార్తలవలన తెలుస్తుంది.

తూర్పు మిజోరాం ప్రాంతాలలోగల కాపలాదారుల భద్రతాదళాలకు మిజో నేషనల్ ఫ్రంట్ నాయకులు లొంగిపోయారు, తిరుగుబాటు నాయకుల్లో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న లాంగ్‌జాల రెవెన్యూ అధికారి శ్రీ జాదిమా, సబ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ తంగ్‌లాంజాలు ప్రభుత్వానికి లొంగిపోయి వారిలో వున్నారు.

వైద్య సిబ్బంది బదలీలు రు. 2 కోట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 7

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యసిబ్బంది రెండుకోట్ల రూపాయల విలువ గల రెండుకోట్ల రూపాయల విలువ గల బదలీలు రాష్ట్ర మెడికల్ సర్వీసు డైరెక్టరు తెలిపారు.

గతవారం కాల్పులకు ఇజ్రాయిలే కారణం

భద్రతాసంఘంలో అరబ్ ప్రతినిధి వెల్లడి

బైరూత్ (న్యూయార్క్), సెప్టెంబరు 5

గత వారం సూయజ్ ప్రాంతంలో జరిగిన కాల్పులకు ఇజ్రాయిలే కారణమని అరబ్ ప్రతినిధి నేటి బైరూత్ భద్రతాసంఘ సమావేశంలో తెలిపాడు.

గత నవంబరు 22 భద్రతాసంఘ తీర్మానాన్ని అరబ్ అమోదించిందనీ, అమలు చర్యలకి సిద్ధంగా ఉందనీ, అయితే ఇజ్రాయిల్ అందుకు తిరస్కరిస్తున్నదనీ ఆయన ప్రసంగిస్తూ తెలియజేశాడు.

గతవారం సూయజ్ ప్రాంతంలో కాల్పులకు తూటిన్చి కారణమని ఇజ్రాయిల్ గానిచిన ఆరోపణలకు అమెరికా ప్రతినిధి సద్దతును ప్రకటించాయి.

ఇద్దరు పైలెటులు ఈ సందర్భంగా మరణించారని ఇజ్రాయిల్ ప్రతినిధి తెలిపాడు, అయితే మరణించిన వారెవరు అనేవారు తెలియలేదని తెలియజేశాడు. ఇజ్రాయిల్ వద్దకు తెలియజేసినట్లు తెలియజేశాడు.

అనంతరం పాలస్తీనా శరణార్థుల భద్రతా సంఘం నాయకుడు మాట్లాడుతూ ఈ సమావేశం కాలాలో ఎకటించబడలేదు.

కేంద్ర ప్రభుత్వంపై స్వార్థపరుల ఒత్తిడి

కాన్పూర్ సభలో ప్రధాని ఒప్పుకోలు

కాన్పూర్, సెప్టెంబరు 7

దేశంలోని స్వార్థపరవర్గాలనుండి, విదేశ శక్తులనుండి తన ప్రభుత్వంపైకి "ఒత్తిళ్ళు" వస్తున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ చెప్పారు. వాటిని ప్రతిఘటించేందుకు కృతనిశ్చయాన్ని ఆమె పునరుద్ఘాటించారు.

విదేశ వత్తిళ్లు కూడా భారతదేశంలోని శక్తుల ద్వారానే ప్రయోగింపబడుతున్నాయని చెప్పారు. ఇక్కడ తిలక్ హాలులో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ ఒత్తిడి దేశానికి కొత్త కాదని, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నాయకుడుగా ఉన్నప్పుడు కూడా ఉండేదని ప్రధాని శ్రీమతి గాంధీ చెప్పారు.

జాతీయ స్వాతంత్ర్యాన్ని పటిష్టపరుచేందుకు గ్రామాన్ని కొన్ని వర్గాల స్వార్థపరవర్గాలు దాన్ని కబళించాయన్నారు. అందువల్ల ప్రభుత్వ విధానాలను మార్పు చేయడం ఒత్తిడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

విదేశాంగ విధానంలో ఏదో ఒక అగ్రరాజ్యంతోనో చేరాలని కొందరు ఒత్తిడి తెస్తున్నారు. మనం మధ్యస్థంగా అనుసరిస్తున్నందుకు తరచు రెండు వైపులా ఒత్తిడి వస్తుంటాయి అని అన్నారు.

విదేశాలలోని భారతీయులకు ఇబ్బంది కలిగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని, అవసరమయితే మరిన్ని స్థానాల్లో సహాయక కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేయూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆహార సమస్య విషయంలో వున్నదని కొందరు ప్రచారం చేస్తున్నారని, అయ్యలు, గోదుమలు, జొన్నలు ప్రభుత్వంవద్ద అందుబాటులో వున్నాయని, అందోళన చెందవలసిన పని లేదన్నారు.

ఎరువుగానం కొరకు ప్రతి రైతుకు 600 ఇవ్వడం సాధ్యపడేదికాదని, స్థోమత గల రైతులు దాన్ని కొనుగోలు చేస్తున్నారు. గనుక దాన్ని పొందవలసినట్లు చేసుకుంటారని అన్నారు.

ప్రజలు, ప్రభుత్వ అధికారులందరూ కలసి పరిస్థితులను ఎదుర్కొనేందుకు కృషి చేయాలన్నారు.

